# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

పత్రికా ప్రకటన. **తేదీ.02.06.2025.**

**<u>సత్యనారాయణ పురం నూతన పోలీసుస్టేషన్ ను ప్రారంభించిన రాష్ట్ర హోంశాఖామాత్యులు శ్రీమతి వి.అనిత గారు.</u>**

ముత్యాలంపాడు స్ట్రీట్, జి.ఎస్.రాజు రోడ్ లో అత్యాదునిక సౌకర్యాలతో నిర్మించిన సత్యనారాయణపురం మోడల్ పోలీసు స్టేషన్ భవనాన్ని ఈ రోజు రాష్ట్ర హోంశాఖా మాత్యులు శ్రీమతి వంగలపూడి అనితగారి చేతులమీదుగా ప్రారంబించడం జరిగింది. ఈ పోలీసు స్టేషన్ లో అధికారుల రూమ్లు, సెంట్రీ, రిసెప్షన్, మహిళా హెల్ప్ డెస్క్ లతోపాటు సి.డి.ఆర్.అనాలసిస్, సైబర్ క్రైమ్, సి.సి.టి.ఎన్.ఎస్., ఎల్.హెచ్.ఎం.ఎస్ , ఫెసియల్ రికగ్నైజేషన్ కెమెరాలు, మొదలగు విభాగాలను ఏర్పాటు చేయడం జరిగింది. వీటితోపాటు, సిబ్బంది కోసం జిమ్, పిల్లల కోసం ప్రత్యేకమైన ప్లే రూమ్ లను ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు గా రాష్ట్ర హోంశాఖా మాత్యులు శ్రీమతి వంగలపూడి అనితగారు, రాష్ట్ర డి.జి.పి. శ్రీహరీష్ కుమార్ గుప్తా ఐ.పి.ఎస్.గారు, నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు, ఎన్.టి.ఆర్.జిల్లా ఎం.పి. శ్రీ కేశినేని శివనాద్ (చిన్ని) గారు, ఎం.ఎల్.ఏ. శ్రీ బొండా ఉమా మహేశ్వర రావు గారు, డి.సి.పి.లు శ్రీమతి కె.జి.వి.సరిత ఐ.పి.ఎస్.గారు, శ్రీ తిరుమలేశ్వర రెడ్డి ఐ.పి.ఎస్.గారు, శ్రీ ఎ.బి.టి.ఎస్. ఉదయారాణి ఐ.పి.ఎస్.గారు, శ్రీ కృష్ణమూర్తి నాయుడు గారు, శ్రీ ఎస్.వి.డి.ప్రసాద్ గారు, తదితరులు పాల్గొన్నారు.

ఈ సంధర్బంగా రాష్ట్ర హోంశాఖా మాత్యులు శ్రీమతి వంగలపూడి అనితగారు మాట్లాడుతూ..... సత్యనారాయణపురం మోడల్ పోలీసు స్టేషన్ ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది, టెక్నాలజీ అందిపుచ్చుకోవడంలో ఏపీ పోలీసులు ముందున్నారు, టెక్నాలజీ ద్వారా నేరాలకు ఏపిలో అడ్డుకట్ట వేస్తున్నాం. కార్పొరేట్ కంపెనీలకు దీటుగా మోడల్ పోలీస్ స్టేషన్లను ఇకపై నిర్మిస్తాం. హాట్ స్పాట్ లు ఎక్కువగా ఉన్న విజయవాడ లాంటి చోట పటిష్టమైన భద్రత అవసరం. ఎన్.టి.ఆర్.జిల్లా డ్రోన్, సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఉంది. ప్రజల భాగస్వామ్యంతో నేరాలను అరికడుతున్నాం. పోలీసు స్టేషన్ కి ఫిర్యాదు దారులు వస్తె పరిసరాలు ప్రభావితం చేస్తాయి,పోలీసు స్టేషన్ లో జిమ్,యోగా రూమ్ కూడా ఏర్పాటు చేయడం అభినందనీయం, నేరస్తులకు భయం కలిగేలా ఏపి పోలీసుల పనితీరు ఉంది, విజయవాడలో గంజాయ్, బ్లేడ్ బ్యాచ్ లకు పోలీసులు చెక్ పెట్టారు, నేరాల నియంత్రణకు టెక్నాలజీ ఎంతో ఉపయోపడుతుంది, నేరం జరిగిన 24 గంటల్లోనే నిందితులను పట్టుకుంటున్నారు, అది ఇన్విజిబుల్ పోలీసింగ్ తో సాధ్యం అవుతోంది, గంజాయ్ నిర్మూలనలో ఈగల్ టీమ్ పనితీరు బాగుంది, శాంతి,భద్రతలు రక్షించాల్సిన బాధ్యత పోలీసులకు ఉంటుంది, పోలీసులు కఠినంగా ఉంటేనే నేరాలు అదుపులో ఉంటాయి తెలియజేశారు.

నగర పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారు మాట్లాడుతూ..... ఈ రోజు ఈ పోలీసు స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర హోంశాఖా మాత్యులు శ్రీమతి వంగలపూడి అనిత గారికి , రాష్ట్ర డి.జి.పి. శ్రీహరీష్ కుమార్ గుప్తా ఐ.పి.ఎస్. గారికి, ఎం.పి. శ్రీ కేశినేని శివనాద్ (చిన్ని) గారికి, ఎం.ఎల్.ఏ. శ్రీ బొండా ఉమా మహేశ్వర రావు గారికి, డి.సి.పి.గార్లకు హృధయపూర్వక నమసుమాంజలి, ఈ రోజు చాలా మంచి పోలీసు స్టేషన్ చేయాలనే ఉద్దేశంతో పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ నిర్మించిన ఈ భవనాన్ని మేడమ్

గారు ప్రారంభించడం చాలా సంతోషం, ప్రభుత్వం పోలీసు ఎలా ఉండాలో నిర్దేశిస్తున్న వేల శాంతిభద్రతల పర్యవేక్షణలో పోలీసు శాఖ ఎల్లపుడూ అప్రమత్తంగా ఉండాలనే ఉద్దేశంతో ఈ ఒక పోలీసు స్టేషన్ లను మోడల్ పోలీసు స్టేషన్లు గా తీర్చిదిద్దాలనే కంకణం కట్టుకుని ఈ రోజు ఇక్కడ టెక్నాలజికల్ గా ముందుకు వెళుతూ ఎట్టి పరిస్థితులలో కూడా నేరస్థుడు నేరం చేయాలంటే భయపడేలాగ, నేరం జరిగితే కచ్చితంగా 24 గంటల లోపే నేరస్థుడిని గుర్తించేలాగా ఉద్దేశంతో ఎన్.టి.ఆర్. పోలీసు కమిషనరేట్ పనిచేస్తుంది. మీ కందరికి తెలుసు వినూత్నంగా సురక్షా కమిటీ ల ఏర్పాటు, వేల సి.సి.కెమెరాల ఏర్పాటు, E-Pahara, Cyber citizens, AsTram, Victim compensation, Cloud Petrols, Traffic Ambassadors, Falcon, Cheruva, మొదలగు కార్యక్రమాలతో ప్రజలకు విశేష సేవలనిస్తున్నాము. ఈ విధంగా టెక్నాలాజికల్ గా దేశంలోనే అత్యున్నంగా ఎదగాలనే పోలీసు శాఖ కృషి చేస్తుంది. ఆ సంధర్బంలో విజయవాడ నగరంలో ఎంధరో ధాతలు ముందుకు వచ్చి వారి దాతృత్వాన్ని చాటుకుంటూ పోలీసు శాఖకు అన్నీ వేళల సహాయ సహకారాలు అంధిస్తున్నారు. వారంధరికి ధన్యవాధాలు తెలియజేసినారు.

ఈ సంధర్బంగా ఎన్.టి.ఆర్.జిల్లా ఎం.పి. శ్రీ కేశినేని శివనాద్ (చిన్ని) గారు మాట్లాడుతూ... నగరంలో శాంతి భద్రత ల పరిరక్షణ కోసం సిసి కెమెరాలు, డ్రోన్స్, పోలీస్ స్టేషన్ ఆధునీకరణకు సహరిస్తున్న దాతలకు ధన్యవాదాలు, హోం మినిస్టర్ అనిత గారి ఆధ్వర్యంలో రాబోయే రెండు మూడు ఏళ్లలో రాష్ట్రంలోని ప్రతి పోలీస్ స్టేషన్ మోడరన్ పోలీస్ స్టేషన్ అవుతుంది, పోలీసు కమిషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారి నేతృత్వంలో కార్పొరేట్ కార్యాలయానికి దీటుగా సత్యనారాయణ పురం పోలీస్ స్టేషన్ నిర్మాణం జరిగింది,త్వరలో ఎన్టీఆర్ జిల్లా పోలీస్ విభాగం లో రాష్ట్రం లోనే ఆదర్శవంతమైన జిల్లా గా తయారు అవుతుంది.

ఈ నేపధ్యంలో మా ఆర్ట్స్ రవికుమార్ (చంటి) మరియు "కేతినేని డిజిటల్స్" కేతినేని సరళ గారు కలిసి "మా కేతినేని ఛారిటీ" పేరిట ఇకపై అన్ని సేవా కార్యక్రమాలను విజయవాడ పోలీసు శాఖ ద్వారా ప్రజలకు మరింత సేవ చేయాలనే సదుద్దేశంతో నూతన పోలీసు స్టేషన్ కు ఒక LED స్క్రీన్ ను అంధించడంతోపాటు, అతి త్వరలో ప్రజలు వివిధ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, చిన్నపిల్లలకు డ్రగ్స్, బెట్టింగ్, ఈవ్ టీజింగ్ వల్ల కలిగే హానులు, సైబర్ నేరాల ప్రభావం, ట్రాఫిక్ నియమాల గురించి వీడియోల రూపంలో అవగాహన కల్పించే విధంగా ఒక పెద్ద IED స్క్రీన్ ఏర్పాటు చేసిన వాహనాన్ని అంధించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సంస్థ నిర్ణయాన్ని రాష్ట్ర హోంశాఖా మాత్యులు శ్రీమతి వి.అనిత గారు మరియు పోలీసు అధికారులు అభినంధించారు.

* * *